**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 05.06.2026** **సమయం: 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. నాగర్‌కర్నూల్ జిల్లాలోని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన నార్లాపూర్ కాలువల నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో ఈ రోజు పరిశీలించారు.
2. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.
3. మృగశిర కార్తెను పురస్కరించుకుని బత్తిని కుటుంబీకులు ఉచితంగా అందించే చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.
4. రాష్ట్రంలో వచ్చే అయిదు రోజుల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

……………………………………………………

**రేవంత్ రెడ్డి**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన నార్లాపూర్ ప్యాకేజీ–2, ప్యాకేజీ–3 కాలువల నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం పరిశీలించారు. ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పాలమూరు ప్రాంతానికి సాగు, తాగునీటి అవసరాలను తీర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి

చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఉన్నారు.

కాగా ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని ఆ పార్టీ నాయకులు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

........PTC నాగర్‌కర్నూల్ జిల్లా

**పర్యావరణ దినోత్సవం**

ఈ రోజు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమంలో భాగంగా భూమిపై జీవాన్ని కాపాడటంపై అవగాహన కల్పించడానికి 1973 నుంచి ప్రతి ఏటా జూన్ 5 న దీనిని నిర్వహిస్తున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని తెలియజేశారు.

....డెస్క్

**పర్యావరణ దినోత్సవం - జిల్లాలు**

పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిక్షణపై అవగాహన కల్పిస్తున్నారు.

ములుగు జిల్లా ఇంచర్ల ఎకో పార్కులో జిల్లా అటవీశాఖ నిర్వహించిన కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..

**బైట్: సీతక్క**

కార్యక్రమంలో భాగంగా ఎకో పార్కు నిర్మాణంలో భూమి కోల్పోయిన వారికి మంత్రి సీతక్క నష్టపరిహారాన్ని అందించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో ఉన్న జిల్లా కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలోని జూలూరు పాడు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ....

**బైట్: చిలుకూరి రమేష్**

కరీంనగర్ జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు మొక్కలు నాటారు.

ఆసిఫాబాద్ జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు మున్సిఫ్ కోర్టు జడ్జ్ రవి కుమార్ మాట్లాడుతూ..

**బైట్: మున్సిఫ్ కోర్టు జడ్జ్ రవి కుమార్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, దీనికోసం ప్రతి ఒక్కరు ప్రభుత్వ యంత్రాంగం తో కలిసి రావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

PTC Mulugu Dist, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం...**

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పర్యావరణాన్ని రక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

మహబూబాబాద్ జిల్లా లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకాశవాణి తో మాట్లాడుతూ....

**బైట్ రాంచందర్ రావు .........**

.....పి టి సి, మహబూబాబాద్ జిల్లా

**కిషన్ రెడ్డి**

పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్' పిలుపు మేరకు ఈ ఉదయం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో మొక్క నాటారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనేది కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే ఒక మహత్తర ప్రజా ఉద్యమమని అభివర్ణించారు..

.....HYD -PTC

**పొన్నం – పర్యావరణం**

పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కృష్ణకాంత్ పార్క్ లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా.. అటవీ శాఖ ఆధ్వర్యంలో 12 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని కోరారు.

.....HYD -PTC

**చేప ప్రసాదం**

హైదరాబాద్ లో చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు సాగుతున్నాయి. మృగశిర కార్తెను పురస్కరించుకుని బత్తిని కుటుంబీకులు ఉచితంగా అందించే ఈ ప్రసాదం కోసం దేశం నలుమూలల నుండి లక్షలాది మంది ఆస్తమా రోగులు నగరానికి వస్తారు. ఈ నెల 8, 9

తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈ పంపిణీ జరుగుతుంది. దీనికోసం మత్స్యశాఖ ఇప్పటికే చేప పిల్లలను సిద్ధం చేస్తుండగా.. జలమండలి, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, ట్రాఫిక్ వంటి వివిధ శాఖల అధికారులు సమన్వయ కమిటీగా ఏర్పడి పనులను ముమ్మరం చేశారు. రోగుల రక్షణ, భారీ రద్దీని నియంత్రించడం కోసం నాంపల్లి, అజంతా గేట్, మాలకుంట పరిసర ప్రాంతాల్లో సుమారు 600 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

....... PTC HYD

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే అయిదు రోజుల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

.....పీఎన్

**టీఎం యూఎస్**

తమ ప్రభుత్వం సృష్టించిన అత్యంత అనుకూలమైన వాతావరణం వల్ల సాంకేతిక పరిజ్ఞానం, ఇంజనీరింగ్, లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణా మారుతోందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అమెరికా టెలికాం దిగ్గజం టి-మొబైల్ యుఎస్ గ్లోబల్ సొల్యూషన్స్ సంస్థకు చెందిన గ్లోబల్ టెక్నాలజి సెంటర్‌ను మంత్రి శ్రీధర్ బాబు నిన్న హైదరాబాద్‌లో ప్రారంభించారు. విభిన్న రంగాలకు చెందిన నిపుణులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నందున అనేక సంస్థలు తమ నూతన కేంద్రాల ఏర్పాటు చేయడానికి రాష్ట్రానికి వస్తున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు.

...పీఎన్

**ప్రభుత్వ వైద్యుల సమ్మె**

బదిలీల్లో జీవో నెం.38 నిబంధనలు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం విధించిన గడువుపై ప్రభుత్వం స్పందించకపోవడంతో వైద్యులు ఈ రోజు ఉదయం నుంచి విధులను బహిష్కరించారు. దీంతో ఉస్మానియా, గాంధీ వంటి ప్రధాన ఆసుపత్రులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఓపీ సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. చికిత్స కోసం వచ్చిన వేలాది మంది రోగులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అయితే, కేవలం అత్యవసర సేవలను మాత్రమే మినహాయించినట్లు వైద్యులు ప్రకటించారు.

.......... PTC, HYD, నల్లగొండ